
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

JANUARY 2006

సంవత్సర చందా రూ. 50/-

## క్రీస్తు సంఘములు సమర్పించుచున్న

### సత్యవాణి టి.వి. కార్యక్రమములను

| | | |
|---|---|---|
| ప్రతి మంగళవారం | : | ఉదయం 6:30 గం॥లకు 'మా' టి.వి. లోను |
| ప్రతి శనివారం | : | ఉదయం 6:30 గం॥లకు 'తేజ' ఛానల్ లోను చూడండి |
| ప్రతి గురువారం (కాకినాడలో మాత్రమే) | : | SITI కేబుల్ & IN కేబుల్‌లో ఉదయం 7:00 గం॥లకు, సాయంత్రం 5:30 గం॥లకు |
| ప్రసంగీకులు | : | బ్రదర్. జాషువా గూటం<br>బ్రదర్. రిక్కీ గూటం |

సత్యసువార్తను వినండి !!

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH



P.O.Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**



*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి 26 జనవరి 2006 సంచిక 6


# శిష్యులు శరీరమును ఎత్తికొనిపోయిరా?

## (Did the Disciples Remove the Body?)

గత రెండు వారములుగా మనము యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును పరిశోధించుచుంటిమి. సమాధిలో యుంచ బడిన క్రీస్తు శరీరమును ఆయన శత్రువు లెవరు ఎత్తుకొనిపోయి యుండ లేదని గతవారము మన పరిశోధన వలన నిర్ధారణ అయినది. అయితే ఆయన శిష్యులు ఆయన శరీరమును ఎత్తుకొని పోయిరా? అనే ప్రశ్నకు ఈరోజు మనము పరిశోధింతము.

క్రీస్తు శిష్యులు ఆయన శరీరమును ఎత్తికొనిపోయిరా? చరిత్రలో మనకున్న ఋజువులనుబట్టి అట్టిపని జరుగుట అసాధ్యమని మన మెరుగుదుము. ఆయన శిష్యులే ఆయన శరీరమును ఎత్తికొని పోయిరని శత్రువులు మాత్రము చెప్పారు. గాని శిష్యులైతే దేవుని శక్తివలన క్రీస్తు మృతులలో నుండి సజీవుడై లేచెనని సాక్ష్యమిచ్చిరి. వీరిద్దరి మాటలు ఒకదాని కొకటి వ్యతిరేకముగా యున్నవి

గనుక వీరిలో ఎవరిదో ఒకరిది అబద్ధ సాక్ష్యమై యుండవలెను.

క్రీస్తు శరీరమును సమాధినుండి దొంగిలించుటకు ఆయన శిష్యులకు ఏవిధమైన ఉద్దేశము లేదు. నేను చనిపోయినను తిరిగిలేతును అని ఆయన తన శిష్యులకు అనేక మారులు చెప్పినను వారు నమ్మలేకపోయిరి. ఆయన రాజ్యము భూసంబంధమైనదనియు, దానిపై దృగ్గోచరముగ ఆయన అధిపతి వలె యుండుననియు వారనుకొనిరి. యూదులు యేసును పట్టుకొని, బంధించి ఆయనపై తీర్పు తీర్చుటకు ఏర్పరచగా వారి ఆశలన్నియును వారిలోనే అణగారి పోయెను. అందువలన వారు ఒకరివెనుక మరియొకరు ఆయనను వదలి వెళ్ళి పోయిరి. మిగిలిన కొద్దిమంది ఆయన సిలువ వేయబడుట, సమాధి చేయబడుట చూచిన తరువాత నిరాశజీవులై కాపరిలేని గొర్రెల వలె చెదరిపోయిరి. మూడు దినముల తరువాత క్రీస్తు సమాధినుండి లేచి యున్నాడను సంతోష వర్తమానమును కొందరు స్త్రీలు వారికి తెలియ జేయగా వారా స్త్రీలను నమ్మనొల్లక పోయిరి; సరిగదా యేసే వారికి అనేక మారులు కన్పడివారితో అన్నపానములు పుచ్చుకొను వరకు ఆయన నిజముగ మృతులలో నుండి లేచెనని వారు సంపూర్తిగ నమ్మలేకపోయిరి.

శిష్యులు నిజముగా పునరుత్థానుడైన యేసును చూడలేదు గాని, పునరుత్థాను డైనట్లు వారు దర్శనములను చూచిరి యని కొందరు వాదింతురు. అపొస్తలు లలో ఎవడును క్రీస్తు తిరిగి లేచునని నమ్మలేదు, అట్లు ఊహించలేదు. ఎవరైనను అనాభావ సంగతులను దర్శన ములుగా చూచుట అసాధ్యము. అంతే కాదు 12 మంది అపొస్తలులు ఒకే దర్శనమును ఒకే మారు కనుగొనుట మహా ఆశ్చర్యము !

క్రీస్తు గనుక పునరుత్థానుడు కాని యెడల, అదే సత్యమని శిష్యులు బోధించు టలో వారికి కలిగే ప్రయోజన మేమి యును లేదు. యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షులము అని బోధించుటకు ఆయన శిష్యులు తమ తమ ఉద్యోగములను విడచి, ఆకలి దప్పి కలను, శ్రమలను, చివరకు మరణమును కూడ సహించినట్లు మనకు బాగుగా తెలియును. పునరుత్థానమును గూర్చి బోధించుచున్నందున వారు హింసింప బడి, హేళన చేయబడి, చివరకు చంప బడినందున పేరు ప్రఖ్యాతులను సంపా దించుకొనుటకు వారట్లు చేసి యుండ లేదు. ఒక అసత్యము బోధించుచు దానికొరకు తమ ప్రాణముల నర్పించుట మానవ నైజమునకు తప్పక విరుద్ధముగ నున్నది. ఇక్కడ కనీసము 12 మంది

అపొస్తలులు తమ సాక్ష్యమును మళ్ళించుట కంటే, హింసలను, కష్టములను, మరణమును భరించి దానియందే దృఢముగ నిలిచియుండి క్రీస్తు మృతులలో నుండి లేచెనని చెప్పుచున్నారే! ఒక అసత్యము కొరకు తమ ప్రాణములను పోగొట్టుకొనిన 12 మానవులను మనము ఎన్నడయినను కనుగొనగలమా?

క్రీస్తు శిష్యులు ఆయన శరీరమును దొంగిలించిరని చెప్పునప్పుడు అట్టి అవకాశమును వారు ఎట్లు సంపాదించిరో మనము చెప్పలేము. క్రీస్తు సమాధి రోమా ప్రభుత్వ సిపాయిలచే కావలి యుంచబడినదని మనమందరము ఎరిగినదే! ఎంతమంది సమాధి దగ్గర కావలి యుండిరో మనకు తెలియదు. వారు 15 నుండి 40 మంది అయ్యుండవచ్చును. అంతేకాదు. ప్రతి ఆరుగంటలకు వారు మార్చబడేవారు. క్రీస్తు తిరిగి లేచిన తరువాత కావలి వారిలో కొందరు పట్టణమునకు వచ్చి జరిగిన సంగతులను అన్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి. వారు కావలివారికి చాల ద్రవ్యమిచ్చి - మేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తుకొనిపోయిరని మీరు చెప్పుడని వారిని ప్రోత్సహించిరి.

ఈ సమస్యను మనము పరిశీలించునపుడు కావలివారు సమాధి యొద్ద ఒకేఒక్క పనికొరకు, అంటే సమాధిని కావలి యుండుటకే ఉంచబడిరి యని మనము గ్రహింపవలెను. ఈ కావలివారు ఇప్పుడు, మేము నిద్రపోవుచుండగా శిష్యులు రాత్రివేళ వచ్చి యేసును ఎత్తికొని పోయిరని చెప్పుచున్నారు. సమాధి దగ్గర కావలియున్న వారందరు ఒకే సమయమున నిద్రించుట అసంభవము, సరిగదా డ్యూటీలో నిద్రపోయే సైనికుడు మరణ శిక్షకు పాత్రుడు. అయితే కావలి వారిలో ఎవరును అందు విషయమై మరణశిక్ష ననుభవించినట్లు చరిత్ర మనకు చెప్పుట లేదు.

శిష్యులు శరీరమును ఎత్తికొని పోయిరని చెప్పు కథనము సిపాయిలలో గాక ప్రధాన యాజకులలో ఉద్భవించెను. ఆ కథను చెప్పుటకు వారు సిపాయిలకు లంచమిచ్చిరి. నిజాన్ని చెప్పుటకు ఎవనికీ లంచమవుసరము లేదని మనము ఇట్టే గ్రహించగలము. అంతేకాదు, ఇప్పుడు మనము గమనించవలసిన ఇంకో సంగతి యున్నది - ఒకడు నిద్రించు చుండగా ఏమి జరిగినదో దానిపై సాక్ష్యమిచ్చు వాని సాక్ష్యమును ఏ న్యాయస్థానము కూడ అంగీకరించదు. అందువలన మేము నిద్రించు చుండగా శిష్యులు క్రీస్తు శరీరమును దొంగిలించిరియని చెప్పు

కావలివారి సాక్ష్యమును మనమెట్లు అంగీకరించగలము? వారొకవేళ నిద్రించుచున్న యెడల దొంగిలించిన వారు శిష్యులని వారెట్లెరుగుదురు? ఒకవేళ వారు మెలకువగా యున్న యెడల శరీరమును దొంగిలించకుండగ శిష్యులను వారు ఎందుకు ఆపుచేయలేదు?

శిష్యులు క్రీస్తు శరీరమును ఎత్తికొని పోయినట్లు యూదులందరును నిజముగా నమ్మిరని మనమనుకొనిన యెడల, వారు శిష్యులను బంధించవలసినదని అధికారులను అడిగియుండవలసినదే? లేదా దొంగిలించిన శరీరమును తిరిగి అప్పగించవలెనని వారిని హెచ్చరించి యుండవలసినదే? గాని అట్టిదేమియును జరుగనేలేదు? అయితే ఎందుకు జరుగలేదు? క్రీస్తు శరీరమును దొంగిలించిన కారణముగ శిష్యులెవరును బంధింపబడలేదు గనుక వారిపై మోపిన నేరమును యూదులే నమ్మలేదని మనకు నిర్ధారణమగుచున్నది.

క్రీస్తు శిష్యులు పునరుత్థానమును గూర్చి ప్రకటించుటలో ఏవిధమైన పిరికితనమును వ్యక్తపర్చక ధైర్యముగ ప్రబోధించుచుండిరి. క్రీస్తు చనిపోకముందు బహుపిరికి వానివలె ప్రవర్తించిన అపొస్తలుడైన పేతురు పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి యోహానుతో కూడ,

యెరూషలేములో సొలొమోనుదను మంటపము యొద్ద గుంపుగా పరుగెత్తు కొని వచ్చిన ప్రజలకు ఇట్లు ధైర్యముగ బోధించెను – "ఇశ్రాయేలీయులారా, మీరు వీని విషయమై ఎందుకు ఆశ్చర్య పడుచున్నారు? – అబ్రాహాము ఇస్సాకు యాకోబు అనువారి దేవుడు, అనగా మన పితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమపరచి యున్నాడు. మీరాయనను అప్పగించితిరి. పిలాతు ఆయనను విడుదల చేయుటకు నిశ్చయించినప్పుడు మీరు అతని యెదుట ఆయనను నిరాకరించిరి. మీరు పరిశుద్ధుడును నీతిమంతుడునైన వానిని నిరాకరించి నరహంతకుడైన మనుష్యుని మీక అనుగ్రహింపుమని అడిగితిరి. మీర జీవాధిపతిని చంపితిరిగాని దేవుడ ఆయనను మృతులలో నుండి లేపెను అందుకు మేము సాక్షులము – సహోదర లారా, మీరును మీ అధికారులున తెలియక చేసితిరని నాకు తెలియును అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడున సమస్త ప్రవక్తలనోట ముందుగా ప్రచు పరచిన విషయములను ఈలాగ నెరవేర్చెను. ప్రభువు సముఖము నుం విశ్రాంతి కాలములు వచ్చునట్లును, మి కొరకు నియమించిన క్రీస్తును ఆయ పంపునట్లును, మీ పాపములు తుడి వేయబడు నిమిత్తమును మారుమనస

నొంది తిరుగుడి" (అపొ.కా. 3:11-20). మరునాడు అధికారులు, పెద్దలు శాస్త్రులు, ప్రధాన యాజకులు మొదలగు వారందరి యెదుట పేతురు నిర్భయముగ ఇట్లు ప్రకటించెను : "ప్రజలు అధికారులారా, పెద్దలారా, మీరందరును, ఇశ్రాయేలు ప్రజలందరును తెలిసికొనవలసిదేమనగా మీరు సిలువ వేసినట్టియు, మృతులలో నుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసు నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో నియ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అని బోధించెను" (అపొ.కా. 4:12). "అయినను ఇది ప్రజలలో ఇంక వ్యాపింప కుండుటకై - ఇక మీదట ఈ నామమును బట్టి యే మనుష్యులతోనైనను మాటలాడ కూడదని మనము వారిని బెదరు పెట్టవలెనని చెప్పుకొనిరి. అప్పుడు వారిని పిలిపించి - మీరు యేసు నామమును బట్టి యెంత మాత్రమును మాటలాడకూడదు, బోధింపను కూడదని వారి కాజ్ఞాపించిరి. అందుకు పేతురును యోహానును వారిని చూచి-దేవుని మాట వినుటకంటే మీమాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి" (అపొ.కా. 3:17-20). అపొస్తలులు ఇచ్చుచున్న సాక్ష్యమును బట్టి వారు పునరుత్థానమును గూర్చి అబద్ధమాడుటలేదు గాని వారి దృఢ విశ్వాసమును అతి ఖచ్చితముగ నిర్భయముగ ప్రకటించుచుండిరి.

క్రీస్తు శరీరమును శిష్యులు సమాధి నుండి ఎత్తికొని పోయిరా? క్రీస్తు శిష్యులు ఆయన తిరిగి లేచుననని విశ్వాసముంచనందువలన, ఆయన దేహమును దొంగిలించు అభిప్రాయము వారికి లేనందునను, సమాధిచుట్టు కావలివారుండుట చేతను, శిష్యులెవరు బంధిపబడకపోవుట చేతను శిష్యులెవరు క్రీస్తు శరీరమును సమాధి నుండి దొంగిలించి యుండలేదని తప్పక నిరూపణ యగుచున్నది. గనుక మనము గ్రహింపవలసినది ఒకే ఒక్కటి యున్నది: క్రీస్తు మృతులలో నుండి లేచెను !! దీనికింక తిరుగు లేదు. అది ఒక గొప్ప వాస్తవము. వచ్చే సంచికలో ఈ గొప్ప సత్యమును మరింత సుదీర్ఘముగ తెలిసికొందము.

మృతులలో నుండి తిరిగి లేచిన యేసునందు మీరు విశ్వాసముంచుడి. మీ విశ్వాసమునకు విధేయతను జోడించుడి. అట్లు చేసి పునరుత్థానుడైన క్రీస్తు యొక్క సువార్తను మీరును చాటించుడి. అప్పుడు మీరు ఇహమందును, పరమందును తప్పక దీవించబడుదురు !!

# ఫరో నుండి ఒక పాఠము

**(A Lesson from Pharoah)**

నిర్గమ కాండము 14వ అధ్యాయములో ఒక ఆశ్చర్యకరమైన దృశ్యము - మనకు కనబడును. ఐగుప్తు దేశమును విడచి వెళ్ళిపోవుచున్న ఇశ్రాయేలీయులను తిరిగి తీసికొని వచ్చుటకు ఐగుప్తు రాజైన ఫరో సైన్యముతో రథములపైన బయలు వెళ్ళెను. అయితే యెహోవా దేవుడు ఎఱ్ఱ సముద్రమును రెండు పాయలు చేయగా ఆరిన నేలపై ఇశ్రాయేలీయులు ఎఱ్ఱ సముద్రము గుండా ప్రయాణమై పోయిరి. వారిని తరుముచు వెళ్ళిన ఫరో సేనలను దేవుడు ఆ సముద్రము మధ్యనే సంపూర్తిగ హతము చేసెను. నీళ్ళు తిరిగివచ్చి ఆ రథములను రౌతులను వారి వెనుక సముద్రములోనికి వచ్చిన సర్వసేనను కప్పివేసెను. వారిలో ఒక్కడైనను మిగిలి యుండలేదు. ఇశ్రాయేలీయులు చచ్చిన ఐగుప్తీయులను సముద్ర తీరమును చూచిరి.

ఇది చాల ఆశ్చర్యమును భయమును కలిగించు దృశ్యము. అయినను యెహోవా బాహుబలమును మనము గమనించినప్పుడు ఆయన యెదుట భయపడకుండా ఉండలేము. ఈ మరణ దృశ్యాన్ని మనము చూచుచున్నప్పుడు చనిపోయిన ఐగుప్తీయుల శవములలో వారి రాజు యొక్క శవము కూడ కన్పడును. ఆనాటి కాలములో బహు పేరు ప్రఖ్యాతులు గాంచిన ఫరో చక్రవర్తి ఇంత హీనస్థితిలో ఏల చనిపోయాడు? అనే ప్రశ్న మనకు రావచ్చును.

ఫరో రాజు ఇశ్రాయేలీయులను విడిపించునట్లు దేవుడు ఐగుప్తు దేశము మీదికి పదిరకములైన తెగుళ్ళను రప్పించెను. ఆ తెగుళ్ళ వలన ఫరో నాశనము కాలేదు ఏలయనగా దేవుడు ఫరోను మిగిలిన వారికి ఒక మాదిరిగా చూపించగోరెను. మరియు యెహోవా దేవునికి వ్యతిరేకముగా పాపము చేసిన వానికి కలిగే దుస్థితిని అతనిద్వారా తెలియ జేయగోరెను. తన సేవకుడైన మోషే ద్వారా దేవుడు ఫరోకు ఇట్లు తెలియజేసెను. భూమి మీద నుండకుండ నీవు నశించిపోవునట్లు నేను నా చెయ్యి చాపి యుంటినేని నిన్నును నీజనులను తెగులుతో కొట్టి వేసియుందును. నా బలమును నీకు చూపునట్లును, భూలోక మందంతట నానామమును ప్రచురము చేయునట్లును ఇందుకే నిన్ను నియమించితిని" (నిర్గమ 9:15,16).

పాపము చేయునట్లు ఫరోను

యెహోవా ప్రోత్సహించలేదు, దేవుని యెదుట దుష్టత్వమును జరిగించుటకు ఆయన అతని నియమించలేదు. అయితే దేవునికి ఆయన ప్రజలకు వ్యతిరేకముగా అతడు జరిగించిన ఘోర కృత్యములను బట్టి తన హృదయమును కఠిన పరచుకొనినవాడై దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయువారికి కలుగు తీర్పుకు అతడొక గొప్ప ఉదాహరణగా నేటికిని యున్నాడు. అందువలననే "భూలోకమందంతట నానామమును ప్రచురము చేయునట్లు ఇందుకే నేను నిన్ను నియమించితిని" అని యెహోవా అతనికి తెలియజేసెను.

ఈ ఫరో రాజు యొక్క సందర్భములో మూర్ఖులైన అధిపతులను నాయకులను, తమ స్థానములో దేవుడు కొంత కాలము మట్టుకు ఉండనిచ్చునని వారి దుష్టత్వము రోజు రోజుకు పెరిగిపోవుచున్నను వారిని సహించునని తెలియుచున్నది. ఇంకోసంగతి యేమంటే అట్టి దుష్టులను దేవుడు చివరిగా నాశనము చేయుసరికి ఆయన మహిమ మరింత ప్రకాశమానముగా కనబడును అనికూడ మనము గమనించవలెను. ఐగుప్తీయులు గర్వించి ఇశ్రాయేలీయుల మీద చేసిన దౌర్జన్యమును బట్టి ఆయన చేసిన దానిని చూచి, యెహోవా సమస్త దేవతలకంటె గొప్పవాడని ప్రజలు గ్రహించిరి (నిర్గ 18:11). ఈ సందర్భమును గూర్చి అపో.పౌలు ఇట్లు వ్రాసెను: "కాబట్టి యేమందుము? దేవునియందు అన్యాయముగలదా? అట్లనరాదు అందుకు మోషేతో ఈలాగు చెప్పుచున్నాడు - ఎవనిని కరుణింతునో వానిని కరుణింతును; ఎవనియెడల జాలి చూపుదునో వానియెడల జాలిచూపుదును. కాగా పొందగోరు వానివలనైనను ప్రయాసపడు వానివలనైనను కాదుగాని, కరుణించు దేవుని వలననే అగును. మరియు లేఖనము ఫరోతో ఈలాగు చెప్పెను. నేనే నీయందు నా బలము చూపుటకును, నానామము భూలోకమందంతట ప్రచురమగుటకును అందు నిమిత్తము నిన్ను నియమించితిని" (రోమా 9:15-18). దీనియంతటినిబట్టి మనము నేర్చుకొనవలసిన కొన్ని సంగతులున్నవి:

**1. మనలో ప్రతివానిని గూర్చి దేవునికొక సంకల్పము ఉన్నది.** అంటే కొందరు దుష్కార్యములు చేయుదురు గనుక వారు దుష్టులుగా యుండుటకు ఆయన సంకల్పించెనని దీని భావము కాదు. కొందరు సత్కార్యములను చేయుదురు గనుక వారిని గూర్చి దేవుడు అట్లు సంకల్పించెనని దాని భావము కాదు. దేవుడు ప్రతివానిని గూర్చి ఒక సంకల్పము కలిగియున్నాడు. ఆయన యోచించిన

విధముగానే మానవులు నడుచుకొన వలెనని ఎవరిని ఒత్తిడి చేయడు. ఉదాహరణముగా తల్లిదండ్రులు తమబిడ్డలను గూర్చి రకరకాలుగా యోచించవచ్చును. సంకల్పించవచ్చును గాని పిల్లలకున్న స్వేచ్ఛను, ఎంచుకొనే శక్తిని వారు నాశనము చేయరు. పిల్లలకు వ్యక్తిగత మనస్తత్వములున్నవి గనుక వారి కిష్టమైన దానినే చివరకు వారు ఎంచుకొందురు. అట్లే దేవుడుకూడ మనందరిని గూర్చి యోచించు చున్నాడు. ఉన్నతాశయాలతో (శ్రేష్ఠమైన వాటిని మనము ఎంచుకోవాలని ఆయన కోరుచున్నాడు గాని అందు నిమిత్తమై ఆయన మనలను ఒత్తిడి చేయడు.

దేవుడు మనయెడల ఎల్లప్పుడు ఒక గొప్ప (ప్రణాళికను ఉంచియే యున్నాడు. మనము ఆయన సంకల్పము చొప్పున నడుచుకొనగోరిన యెడల మనలను ఆయన తప్పక వినియోగించు కొనును, దీవించును. ఆయన చిత్తము నకు మనము లోబడ నొల్లకపోయిన యెడల చివరకు ఆయన మనలను శిక్షించును, నాశనము చేయును. ఫరోకు జరిగినది అదే. అతడు మంచిని చేయు నట్లు, సత్పురుషుడుగా తన్నుతాను నిరూపించుకొనగల్గునట్లు దేవుడతనికి తగినంత అవకాశము నిచ్చెను గాని అది నిష్ఫలమాయెను. అతడు యెహోవా దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయ నిశ్చయించుకొనెను గనుక, తిరుగు బాటు దారులందరివలె అతడు నాశనము చేయబడెను. దేవుడు (ప్రతి అతిక్రమ మును, అవిధేయతను తగురీతిగ శిక్షించును, తన యథార్థతను నిరూపించు కొనును అని ఫరో రాజు యొక్క ఉదంతము నుండి మనము నేర్చు కొనగలము.

యెహోవా దేవునితో ఫరో సహ కరించులాగున ఆయన ఫరోకు గొప్ప అవకాశమిచ్చెను. మొదటిగా సమర్థుడైన ఒక గొప్ప సేవకుని, మోషేను ఆయన అతని యెదుట నిలువబెట్టెను. అందు వలన దేవుడు కోరుచున్న దేమిటో ఫరో ఖచ్చితముగా తెలిసికొనే అవకాశమును కలిగియుండెను. అయితే మంచిని కోరుకొనుటకు బదులు అతడు చెడుగునే కోరుకొనెను. రెండవదిగా ఫరో దేవునితో సహకరించుటకు ఇశ్రాయేలీయులను ఒక గొప్ప దేశముగా చేసే తరుణాన్ని దేవుడ తనికి అనుగ్రహించెను. అయితే ప్రభువు దృష్టిలో అతడు చాల అహంకారునిగా ప్రవర్తించెను. 'మోషే అహరోనులు వచ్చి ఫరోనుచూచి, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా, అరణ్యములో నాకు ఉత్సవము చేయుటకు నా జనులను పోనిమ్మని ఆజ్ఞాపించుచున్నాడనిరి. ఫరో, నేను అతనిమాట విని ఇశ్రాయేలీయులను

పోనిచ్చుటకు యెహోవా ఎవడు? యెహోవాను ఎరుగను, ఇశ్రాయేలీయులను పోనియను అనెను" (నిర్గమ 5:1, 2). దేవునితో సహకరించుటకు అతడు నిరాకరించెను. అయితే ఫరో సహకరించు లాగున అతని హృదయమును మార్చు నిమిత్తము దేవుడు మోషే ద్వారా అద్భుతములను సూచక క్రియలను చేయించెను. అయినను అతడు తిరుగుబాటు చేసి తన దేశములో యున్న మాంత్రికులను రప్పించి వారిచేత కూడ సూచక క్రియలను చేయించెను. తద్వారా ఫరో యొక్క హృదయము మరింత కఠినమాయెను, అయితే చివరకు ఐగుప్తు దేశపు మాంత్రికులు తమ ఓటమిని, యెహోవా దేవుని శక్తిని ఒప్పుకొనిరి (నిర్గమ 8:16-19). అయినను ఫరో దేవునితో తన పోరాటమును విరమించుకొనలేదు.

వివిధ రకములైన తెగుళ్ళు ఐగుప్తు దేశము మీదికి వచ్చుచుండగా ఇశ్రాయేలీయుల కోరికలను నెరవేర్చుటకు ఫరో కొన్ని వాగ్దానములను చేసెను. అయితే అతడు చేసిన వాగ్దానములు లేక చూపించిన విధేయత దేవుడు కోరిన దాని కంటె ఎంతో లోపించి యుండెను. అతడు నాలుగు రకములైన ప్రాతిపదికల నిచ్చెను. "మీరు వెళ్ళి ఈదేశములో మీ దేవునికి బలి అర్పించుడని" అతడు మోషే అహరోనులకు చెప్పెను (నిర్గమ 8:25). అట్లు చేయుట మాకు తగదు అని మోషే జవాబిచ్చెను. నీవు దేవుని సేవ చేయాలనుకొంటే అపవాదికి అభ్యంతరము ఏమియు లేదు. కాని నీవు ఆయన సంఘ సభ్యుడవు కాకూడదు. అపవాదికి కావలసిన దంతా అంతే. మీరు ఆరణ్యములో మీదేవుడైన యెహోవాకు బలి నర్పించుటకు మిమ్మును పోనిచ్చెదను గాని దూరముపోవద్దు అని ఫరో మరొక సలహా నిచ్చెను (నిర్గమ 8:28). మోషే దానిని కూడ తిరస్కరించెను అయితే అపవాది యొక్క తంత్రములను మనము గమనించగలము. నీవు క్రీస్తు సంఘ సభ్యుడవు కాకుండ నిమిత్తము అతడు చాల ప్రయత్నము చేయును. ఒకవేళ సభ్యుడవే అయ్యావనుకో, నీవు నమ్మకముగాను, తీవ్రముగాను, దేవుని సేవచేయకుండిన యెడల అది అతనికి సమ్మతమే. తరువాత ఫరో 'మీరో వెళ్ళుడిగాని పిల్లలను కూడ తీసికొని పోరాదు" అని ఇంకొక సలహా నిచ్చెను (నిర్గమ 10:7-11). నీవు భక్తిగల జీవితాన్ని జీవించాలని కోరుచున్న యెడల సరే, మంచిదే కాని, అది నీ పిల్లలకు మాత్రము నేర్పింపవద్దని అపవాది ఇక్కడ చెప్పుచున్నట్లున్నది. మోషే ఫరో సలహాను తిరస్కరించెను. అయితే "మీరు వెళ్ళి యెహోవాను సేవించుడి. మీ మందలు

పశువులు మాత్రమే ఇక్కడ ఉండవలెను. మీ బిడ్డలు మీతో వెళ్ళవచ్చునని" ఫరో ఇంకో సలహా నిచ్చెను. అందుకు మోషే మేము మా దేవుడైన యెహోవాకు అర్పింపవలసిన బలుల నిమిత్తము హోమార్పణ నిమిత్తము నీవు మాకు పశువుల నియ్యవలెననెను. (నిర్గ 10:24-26). నీవు సంఘ కార్య కలాపములలో నిమగ్నుడవై పనిచేసిన యెడల అపవాదికి అభ్యంతరము లేదు గాని నీధనమును, ఆస్థిని ఆయన కొరకు నీవు వినియోగించుట మాత్రము అతనికి ఇష్టములేనట్లు అగుపడుచున్నది. నీ వృత్తి వ్యాపారములు పాపములోను, నీవు క్రీస్తు సంఘములోను ఉండుట అసాధ్యము.

మోషే చేసిన ప్రతిపాదనను ఫరో తిరస్కరించెను. సరిగదా అతడు మోషేతో "నా యెదుట నుండి పొమ్ము; భద్రము సుమీ; నా ముఖము ఇకను చూడవద్దు నీవునా ముఖము చూచుదినమున మరణమవుదువని అతనితో చెప్పెను. అందుకు మోషే - నీవన్నది సరి. నేనికను నీ ముఖమును చూడననెను" (నిర్గమ 10:27-28).

ఫరో యొక్క హృదయ కాఠిన్యమును బట్టి అతడు ఘోరముగా పరాజితు డయ్యెను. తాను కనీ వినీ యెరుగనంత రీతిగా పరాజితుడయ్యెను. "ఒక అర్ధరాత్రి వేళ సింహాసనము మీద కూర్చున్న ఫరో మొదలుకొని చెరసాలలో యున్న ఖైదీల యొక్క తొలి పిల్లవరకు ఐగుప్తు దేశ మందలి తొలి పిల్లల నందరిని పశువుల తొలి పిల్లల నన్నిటిని యెహోవా హతము చేసెను. ఆ రాత్రి ఫరోయు అతని సేవకు లందరును ఐగుప్తీయులందరును లేచి నప్పుడు శవము లేని ఇల్లు ఒకటైన లేకపోయినందున ఐగుప్తులో మహాఘోష పుట్టెను. ఆ రాత్రి వేళ ఫరో మోషే ఆహరోనులను పిలిపించి వారితో మీరును ఇశ్రాయేలీయులును లేచి నా ప్రజలు మధ్యనుండి బయలు వెళ్ళుడి, మీరు చెప్పినట్లుపోయి యెహోవాను సేవించుడి. మీ మందలను పశువులను తీసుకొనిపోవుడి, నన్ను దీవించుడని చెప్పెను" (నిర్గ 12:29-32). అప్పటికే సంసిద్ధులైన ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి మోషే బయటకు తీసికొని వచ్చెను. గాని ఫరో ఇంకా మారుమనస్సు రానం దున వారిని తరిమి ఎఱ్ఱ సముద్రము మధ్య తానును తన సేవకులును హతము చేయబడి నేటికింకను దేవుని యొక్క శక్తిని వారు మన చాటుచునేయున్నారు.

పాపము చేయుచు, దేవుని యెదుట తిరుగుబాటు చేయుచు జీవించుచున్న నీవు మారుమనస్సు పొందవలెనని ఆయన కోరుచున్నాడు. "దేవుని అను గ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక

ఆయన అనుగ్రహైశ్వర్యమును, సహన మును, దీర్ఘశాంతమును తృణీకరించు దువా? అట్లయితే నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు" (రోమా 2:4, 5). అట్లు గాక ఫరో రాజు నుండి ఒక పాఠమును నేర్చుకొని దేవుని నెదిరింపక ఆయనకు లోబడుము. యేసు ప్రభువు నందు విశ్వసించుము. నీ పాపముల విషయమై మారుమనస్సు పొందుము. క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది రక్షింప బడుము. సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను అక్షయతను వెదకిన యెడల ఆయన నిత్యజీవమును నీకిచ్చును (రోమా 2:7).

❊ ❊ ❊ ❊

# వెదకుడి, మీకు దొరకును

(Seek and ye shall find)

యేసు ప్రభువు అడుగుడి మీకియ్య బడును, వెదకుడి మీకు దొరకును అని తన శిష్యులకు చెప్పారు. పాపములో బడి నశించుచున్న మానవజాతి నిజదేవుని, రక్షకుని వెదకాలి. ప్రభువును తెలిసి కొనడానికి, కనుగొనడానికి ప్రతివాడు తన జీవితంలో ప్రథమ స్థానం ఇయ్యాలి. మోషే ఇశ్రాయేలీయులకు ఇట్లు చెప్పెను: "నీ దేవుడైన యెహోవాను మీరు వెదకిన యెడల, నీపూర్ణ హృదయముతోను నీపూర్ణాత్మతోను వెదకునప్పుడు ఆయన నీకు ప్రత్యక్ష మగును...........నీ దేవుడైన యెహోవా కనికరము గల దేవుడు గనుక నిన్ను చెయ్యి విడువడు; నిన్ను నాశనము చేయడు, తాను నీ పితరులతో చేసిన నిబంధన మరచిపోడు" (ద్వితీ 4:29-31). "దేవుని యొద్దకు వచ్చు వాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయ చేయు వాడనియు నమ్మవలెనని" హెబ్రీ 11:6లో వ్రాయబడి యున్నది.

నశించినపోవుచున్న మానవుడు ఆయనను వెదకాలని దేవుడు ఎల్లప్పుడు కాంక్షించారు. మానవుడు పాపములో బడి నశించిపోతే ఆయన సంతోషించరు. "దుర్మార్గుడు మరణము నొందుట వలన నాకు సంతోషములేదు; దుర్మార్గుడు తన దుర్మార్గత నుండి మరలి బ్రదుకుట వలన నాకు సంతోషము కలుగును. కాబట్టి మనస్సు త్రిప్పుకొనుడి, మీ దుర్మార్గత నుండి మరలి మనస్సు త్రిప్పుకొనుడి, మీ రెందుకు మరణము

నొందుదురు? ఇదే ప్రభువగు యెహోవా వాక్కు" అని యెహెజ్కేలు చెప్పుచున్నాడు (యెహెజ్కే 33:11). మనదేవుడు మనకు నిత్యజీవాన్ని అనుగ్రహించుచున్నారు. గాని దానిని మనం వెదకాలి. దాని కొరకు మనం ఆయనను వెదకాలి.

మనం దేవుని వెదకేటప్పుడు ఆయన రాజ్యమును కూడ వెదకాలి. "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకను గ్రహింపబడునని" యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 6:33). ఆయన సంఘమే ఆయన రాజ్యము. ఆయన వాక్యమే నీతి (కీర్తన 119 : 172). ఈలోకంలో అనేక సంఘాలు మనకు కనబడ్డాయి. వివిధ సంఘాలు వివిధ సిద్ధాంతాలను బోధిస్తాయి. గనుక వీటిలో ఏది నిజసంఘము? ఏది వాక్యానుసారం? అని మనం సత్యాన్ని వెదకాలి.

పరలోక రాజ్యాన్ని గూర్చి, క్రీస్తు సంఘాన్ని గూర్చి యేసు ప్రభువు ఉపమాన రీతిగా ప్రజలకు బోధించారు. "పరలోక రాజ్యము దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచిపెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్లి తనకు కలిగిన దంతయు అమ్మి అ పొలమును కొనును" (మత్తయి 13:44). "మరియు పరలో రాజ్యము మంచి ముత్యములను కొ వెదకుచున్న వర్తకుని పోలియున్నది అతడు అమూల్యమైన ముత్యమును కనుగొని పోయి తనకు కలిగిన దంతయ అమ్మి దాని కొనును" (మ 16:45-46).

ప్రవక్తయైన యెషయా ఇట్లు చెప్ప చున్నాడు: "యెహోవా మీకు దొరుకు కాలమందు ఆయనను వెదకుడి. ఆయ సమీపములో యుండగా ఆయనను వేడ కొనుడి. భక్తిహీనులు తమ మార్గమున విడువ వలెను. దుష్టులు తమ తల పులను మానవలెను. వారు యెహోవ వైపు తిరిగిన యెడల ఆయన వారి మీ జాలిపడును. వారు మన దేవుని వైప తిరిగిన యెడల ఆయన బహుగ క్షమించును" (యెషయా 55:6-7 ఆయనను వెదకి కనుగొనడానికి ఇదిగ ఇదియే అనుకూల సమయము, ఇదియే రక్షణ దినమని అపో.పౌలు చెప్ప చున్నాడు (2 కొరి 6:2).

దేవుని మనం ఎట్లు వెదకాలి ఆయన సమీపములో యుండగ ఆయనను వేడుకొనాలి. ఆయన వాక్యమ ప్రకటించబడు చుండగా శ్రద్ధగా వినాలి ఏలయనగా వినుటవలన మనక విశ్వాసము కలుగును. లేదా ఆయన దివ

ంధమును చదువుకొనాలి. వాక్యమును
నుట ద్వారాగాని, చదువుట ద్వారా
ాని లేదా ఈ రెండింటి ద్వారా గాని
శ్వాసము కలుగును (రోమా 10:17;
ోహాను 20:30-31). తరువాత
క్తిహీనులు తమ మార్గమును విడువ
లెను. దుష్టులు తమ తలంపులను
ానవలెను. ఇంకోమాటలో తమ
వర్తనను గూర్చి, తలంపులను గూర్చి
ారు మారుమనస్సు పొందవలెను. "మీ
ాపములు తుడిచి వేయబడు నిమిత్తము
ారుమనస్సు నొంది తిరుగుడి" యని
ుతురు యూదులను హెచ్చరించాడు
అపొ.కా. 3:19). ఏలయనగా
ునుష్యులు అందరు అంతటా
ారుమనస్సు పొందవలెనని దేవుడు
జ్ఞాపించు చున్నారు (అపొ.కా.
7:30). మారుమనస్సు పొందని
యెడల మీరందరు అలాగే నశింతురని
యేసు ప్రభువు చెప్పెను (లూకా 13:5).
ారుమనస్సు పొందిన వారు యెహోవా
పు తిరిగిన యెడల ఆయన వారి మీద
ాలిపడి ఆయన వారిని బహుగా
మించును. అపొస్తలుల కార్యముల
ంధములో యెహోవాను వెదకిన వారు,
ారుమనస్సు పొంది పాపక్షమాపణ
మిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము
ొందవలెనని ఆజ్ఞాపింపబడిరి (అపొ.కా.
:38). మారుమనస్సు పొంది దేవుని

వైపు తిరిగిన వారందరు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. యేసు నేడు పిలుచు చున్నారు. గనుక ఇదియే అనుకూల సమయం, యేసు ప్రభువును నమ్మి బాప్తిస్మము పొందండి. రక్షణ పొందండి (మార్కు 16:16).

దేవుని వెదకు విషయంలో సమయం అతి ప్రాముఖ్యమైనది. కాలాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. "పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండ వలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పని చేయలేడని" యేసు ప్రభువు ఒక సందర్భములో చెప్పెను (యోహాను 9:4). గాని కొందరు బాప్తిస్మము పొందుటకు ఆలస్యము చేయుదురు. యేసు ప్రభువు ఇట్లు చెప్పుచున్నారు. "ఇరుకు ద్వారమున ప్రవేశింప పోరాడుడి; అనేకులు ప్రవేశింప జూతురు గాని వారి వలన కాదని మీతో చెప్పుచున్నాను. ఇంటి యజమానుడు లేచి తలుపు వేసిన తరువాత మీరు వెలుపల నిలిచి తలుపు తట్టి అయ్యా మాకు తలుపు తీయుమని చెప్ప నారంభించినపుడు ఆయన మీ రెక్కడి వారో మిమ్మును ఎరుగనని ఉత్తరము మీతో చెప్పుచున్నాను. అక్రమము చేయు మీరందరు నా యొద్ద నుండి తొలగిపొండని చెప్పును. అబ్రాహాము ఇస్సాకు యాకోబులును సకల

ప్రవక్తలును దేవుని రాజ్యములో ఉండు టయు, మీరు వెలుపలికి త్రోయ బడుటయు మీరు చూచునప్పుడు మీరు ఏడ్చుచు పండ్లు కొరకుదురు" (లూకా 13:24-28).

గనుక మిత్రుడా, నీకు సమయ ముండగానే ప్రభువును వెదకి కనుగొన వలెను.

తరువాత, దేవుని మనము సరియైన స్థలములో వెదకాలి. ఇశ్రాయేలీయులకు మోషే ఇట్లు చెప్పాడు: "మీ దేవుడైన యెహోవా మీ సమస్త గోత్రములలో తన నామమును స్థాపించు కొనుటకు నివాసన స్థానముగా ఏర్పరచుకొను స్థలమును వెదకి అక్కడికే యాత్రలు చేయు చుండవలెను" (ద్వితీ 12:5). ఇంకో మాటలో దేవుడు తన నామమును స్థాపించిన చోటనే ఆయనను వారు వెదకాలి. ఏలయనగా, "నేను నా నామమును జ్ఞాపకార్థముగా నుంచు ప్రతి స్థలములోను నీ యొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదించెదనని" ఆయన వాగ్దానము చేసెను (నిర్గమ 20:24).

అందువలన దేవుడు తన నామము నుంచని గుడులలోను, గోపురములలోను ఆయనను వెదకుట వ్యర్థము. అట్టిప్రదేశ ములలో దేవుని నామమునకు ఘనత కలుగదు. అందున్న వారికి దేవుని

దీవెనలు కలుగవు. ఏలయనగా, 'క్రీస్
యేసు మూలముగా సంఘములో తర
తరములు సదాకాము మహిమ కలుగున
గాక, ఆమేన్" అని వాక్యము చెప్ప
చున్నది. మరియు "ఆయన క్రీస్తు నంద
పరలోక విషయములలో ఆత
సంబంధమైన ప్రతి ఆశీర్వాదమున
మనకను గ్రహించెను" (ఎఫెసీ 3:21
1:3).

మనము ఆత్మీయముగా దీవిం
బడాలంటే ఆయన నామము ధరించి
సంఘములో యుండాలి. ముఖ్యంగ
ముందు మనం ఆయన నామమున
ధరించాలి. అయితే ఆయన నామమ
నెట్లు ధరించగలము? దేవుని వాక్యమ
ఇట్లు చెప్పుచున్నది. "యేసుక్రీస్తు నంద
మీరందరు విశ్వాసము వలన దేవు
కుమారులై యున్నారు. క్రీస్తులోని
బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తున
ధరించుకొని యున్నారు" (గల
3:26-27). ఈ రీతిగా ఎవడైనను క్రీస్
నందున్న యెడల అతడు నూతన సృష్
పాతవి గతించెను, ఇదిగో సమస్తమున
క్రొత్తవాయెను (2 కొరింథీ 5:17). "క్రీస్
యేసులోనికి బాప్తిస్మము పొందిన మ
మందరము ఆయన మరణములోని
బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా
కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్
మృతులలో నుండి యేలాగు లేపబడెనో

ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" (రోమా 6:3-4).

క్రీస్తులో యున్న ఈ నూతన పురుషుడు దేవుని వెదికాడు, కను గొన్నాడు, క్రీస్తు ద్వారా దేవునితో సత్సంబంధము కలిగి ఆయనను సేవించుచుండు వాడు. అతడు దేవుని అడిగితే ఆయన ఇస్తారు. వెదకితే, కను గొంటాడు, తట్టితే అతనికి తీయబడ్తాది. గాని నీ వింకా సువార్తకులోబడి యుండక పోతే నిరాశే నీకు ఎదురవుతాది.

* * * *

# పియానో ఎక్కడ?

## (Where is The Piano?)

బైబిలు పండితులు అన్ని మతాల చరిత్రకారులు కనీసం ఒక విషయాన్ని అంగీకరిస్తున్నారు. క్రొత్తనిబంధన సంఘంలో సంగీత వాయిద్యాలు అసలు లేనేలేవు. వారి వ్యాఖ్యానాన్ని పరిగణించుము :

"పురాతన క్రైస్తవ సంగీతమంతా గాత్రమే" (డా॥ కర్ట్‌షాప్, కొలంబియా యూనివర్సిటి)

యూదులు వారి దేవాలయ సేవలలో గ్రీకులు వారి విగ్రహారాధనలో వాయిద్యాలతో కలిసి పాడడానికి అలవాటు పడ్డారు. క్రైస్తవులుగా మారిన వారు ఇట్టి పాటల విధానానికి క్రొత్తకాదు గాని ప్రాచీన క్రైస్తవులు మాత్రం తమ మత ఆరాధనలో వాయిద్య సంగీతాన్ని ఉపయోగించలేదని సామాన్యంగా చెప్పబడుతుంది. సంగీత వాయిద్యాలు నెమ్మదిగా పరిచయం చేయబడ్డాయి. 5,6 శతాబ్దాలకు పూర్వం దానిని చెప్పవచ్చు. సంఘాలలో ఆర్గన్ 8,9 శతాబ్దాల వరకు తెలియదు. దీనికి పూర్వం ఆర్గన్‌లు తమ స్థానం కేవలం థియేటర్‌లలో మాత్రమే కలిగి ఉన్నవి (లేమేన్ కాలమ్, ప్రెస్బిటేరియన్).

సంఘాలలో సంగీతము అపొస్తులు లంత పాతది; గాని వాయిద్య సంగీతం కాదు (జోసెఫ్ బింగ్‌హామ్; చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్)

కేవలం పాటే..........వాయిద్యాలు వాయించడం అది సంఘంలో అను మతింపబడలేదు." (హుగో లిచెట్ ట్రిటో;

సంగీతము, హిస్టరీ ఎండ్ ఐడియాస్, 34).

వాయిద్య సంగీతము పురాతన క్రైస్తవులు అనుసరించలేదు.....అనేది సంఘ చరిత్ర నుండి తెలుస్తుంది. (ఎన్ సై క్లోపేడడియా ఆఫ్ రెలిజియస్ నా లెడ్జి 852)

మన ఆధారాలన్నీ సంఘము యొక్క గాత్ర సంగీతం గురించే గాని సంగీత కళకు చెందిన ఇతర అంశాలను గురించి అని చెప్పుటకు అయిష్టంగా ఉన్నవి.

(పాల్ హెన్రీ లాంగ్; మ్యూజిక్ ఇన్ వెస్టరన్ సివిలైజేషన్ 53).

గౌరవర్యులైన పండితులు ఆది సంఘములో వాయిద్యాలు ఉపయోగించ లేదని తేలికగా చెప్పేస్తారు. అవి 7,8,9 శతాబ్ధాలలో వచ్చాయి. లేఖనాలలో ఆవేశంతో చెప్పబడుటకు అవి చాల ఆలస్యంగా వచ్చాయి (the shaft heizog ఎన్‌సైక్లోపేడియా ఆఫ్ రెలిజియస్ నాలెడ్జి, Vol. II 1702)

6వ శతాబ్ధంలోని ఆది లేక పురాతన సంఘంలో వాయిద్యాలు లేవు. సంగీతము నెమ్మదిగా, సామాన్యంగా, తిన్నగా ఉండి బోధించుటకు, ఆదరించు టకు పురికొల్పుటకు ఉద్దేశించబడింది (డా॥ టి.అంబ్రోస్, మెధడిస్ట్ కాలెజి, స్కారిట్).

దేవుని స్తుతించుటలో సంగీత వాయిద్యాలు వాయించడం ధూపం వేయడం దీపాలు వెలిగించడం, లాంటివే ధరశాస్త్రము యొక్క ఇతర నీడలను పునరుద్దరించినట్టే (జాన్ కేల్విన్, ప్రెస్బిటేరియన్ టెరిజినేటర్).

అది కనిపించకుండా వినిపించ కుండా ఉంటే మా సంఘాలలో ఆర్గన్ ఉపయోగించుటకు నాకు అభ్యంతరం లేదు (జాన్ వెస్లీ, మెథాడిసస్ట్, ఒరిజినేటర్).

దైవారాధనలోని సంగీతమంతా కూడా ప్రతిస్థలంలో పూర్తిగా గాత్రమే అనడానికి ఎట్టి అనుమానము లేదు (ఎమిల్ నామేన్, ద హిస్టరీ ఆఫ్ మ్యూజిక్ వాల్యూమ్ 1, 177).

ఆది ఆరాధనలో వారు అను సరించిన సంగీతమంతా గాత్రమే. (ఫ్రాంక్ లాన్‌డన్ హంఫ్రీస్, ఎవొల్యూషన్ ఆఫ్ చర్చ్ మూజిక్ 42).

వాయిద్యాలు దేవుని ఆరాధనలో ఏమి ప్రయోజనకరమైనవి కావు అని నేను ప్రకటిస్తున్నాను. అంతేకాదు అవి చెడును కలిగించేవి అనుటకు కారణాలున్నవి. సంగీతము ఒక శాస్త్రంగా నేను గౌరవిస్తున్నాను, ప్రశంసిస్తాను గాని

దేవుని ఇంటిలో సంగీత వాయిద్యం నేను తిరస్కరించి విసర్జిస్తాను. ఇది సంగీతాన్ని దూషించడమే. అనంత ఆత్మ తన అనుచరులు తనను ఆత్మతో సత్యముతో ఆరాధించాలి అని ఆశపడుతుంటే వాయిద్యాలుపయోగించడం సరికాదు (ఆదామ్ క్లార్క్ మెథరిస్ట్).

మొదటి క్రైస్తవ సంఘము యొక్క మతపరమైన ఆరాధనలో సంగీతము యొక్క స్వభావమేమిటనేది మనకు సరియైన జ్ఞానములేదు. అయినప్పటికి అది పూర్తిగా గాత్రమే (డా॥ ఫ్రెడరిక్ లూయి రిట్టర్)

ఆది సంఘము యొక్క సంగీతముపై లౌకికమైన అభిప్రాయముల మచ్చు ఇది. సంఘము స్థాపింపబడిన శతాబ్ధాల తరువాత వరకు వాయిద్యాలు సంఘా రాధనలో వాడబడలేదు. ఆవేశ పూరితమైన అపొస్తలుల ద్వారా నడపబడిన ఆది క్రైస్తవులు వారి సంఘటిత స్వరాలను ఎత్తి తేలికగా, భక్తి భావంగా హృదయాను రంజకంగా పాడారు.

అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్లిరి (మత్తయి 26:30).

అయితే మధ్యరాత్రి వేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచు నుండిరి" (అపొ.కా. 16:25).

ఈ హేతువు చేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును, నీ నామ సంకీర్తనము చేయుదును (రోమ 15:9).

ఆత్మతో పాడుదును, మనసుతోను పాడుదును (1 కొరింధి 14:15)

ఒకని నొకడు కీర్తనలతోను, సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటల తోను హెచ్చరించుచు మీ హృదయములలో ప్రభుని గూర్చి పాడుచు కీర్తించుడి. (ఎఫెసీ 5:19).

సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు బుద్ధిచెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింప నియ్యుడి (కొలస్స 3:16).

నీ నామము నా సహోదరులకు ప్రచుర పరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును" (హెబ్రీ 2:12).

ఎవనికైనను సంతోషము కలిగెనా అతడు కీర్తనలు పాడవలెను. యాకోబు 5:13.

సహోదరులారా మనము దేవునిని, ఆయన మన ఎదుట లేఖనములలో ఉంచిన మాదిరిని యదార్థముగా అనుసరించు వారమైతే మనము ఒక

పియానోను ఆరాధనలో ఏర్పరచి క్రొత్త నిబంధన సంఘములో అనుమతించని దానిని ఏవిధంగా చేయగలము? (1 కొరింధి 4:6; యోహాను 4:24, 17:17; ప్రకటన 22:18). జిహ్వాఫలము హృదయములలో దేవుని గూర్చిన గానమునే తండ్రి అనుమతించారు, మరింకేమి కాదు (కొలస్స 3:17).

- మైక్ బెన్సన్

* * * *

# రక్షణ కొరకు మన వ్యక్తిగత బాధ్యత

ప్రతి వ్యక్తి దేవుని నిబంధనలు ఉల్లంఘించుట కేవలం అది తన స్వంత బాధ్యతయే నని ఈక్రింది ఉదాహరణలు బోధిస్తాయి. ఆదాము దేవుడు చెప్పిన దానిని తిరస్కరించి సాతానును అను సరించుటకు ఎంచుకొన్నాడు. మానవుడు ఏదెను నుండి వెడల గొట్టబడి నందువల్ల అదే చెట్టు పండును తిని ఆదాము చేసిన పాపము లాంటిదే ఇపుడు చేయలేడు. గాని మనము ఆదాము యొక్క తిరస్కారమును అనుసరించి దేవుని మార్గమునకు వ్యతిరేకముగా తిరుగు బాటు చేసినట్లయితే మనము కూడా పాపము చేసిన వారమవుతాము. అవిధేయతలో మనము ఆదాము మార్గము ననుసరించిన యెడల మనము ఆదాముతో ఉన్నాము. మనము విధేయతకు మారకపోయినట్లయితే మన పాపములోనే మనం మరణిస్తాము.

మరొక ప్రక్క తండ్రి యొక్క చిత్తముకు ఆయన సమర్పణ, విధేయతలో మనము యేసు ప్రభువు యొక్క మాదిరిని అనుసరించిన యెడల మనము క్రీస్తులో ఉండి ఆత్మీయముగా జీవించగలం. ఆదాము నందు అందరు మరణిస్తే క్రీస్తునందు అందరు బ్రతికింపబడ్తారు. ఒక్క మనిషి ఆదాము పాపము వల్ల మొదటిసారి మరణము ప్రత్యక్షమయింది గాని ప్రతి ఒక్కరు పాపము చేయుట వల్ల మరణము కొనసాగుతుంది. (రోమా 3:22-24; 5-12; 6:4,17,23. 1 కొరింధి 15:22).

ఈ వచనాలన్నీ కూడా మనము మనస్వంత వ్యక్తిగత పాపము వల్ల దోషుల మయ్యాము అనే ఆ గొప్ప బైబిలు నిబంధనను బోధిస్తుంది.

ద్వితియోపదేశకాండం 24:16 ఏమి చెబుతుందంటే కుమారులు దోషమును

బట్టి తండ్రులకు మరణశిక్ష విధింపకూడదు, తండ్రులు దోషమును బట్టి కుమారులకు మరణశిక్ష విధింపకూడదు, తండ్రులు దోషమును బట్టి కుమారులకు మరణశిక్ష విధింపకూడదు, ఎవని పాపము నిమిత్తము వాడే మరణశిక్ష నొందును". లేఖనాలన్నీటిలో అదే సత్యము తెలుపబడింది. మనము చేయుటకు ఎంచుకొనిన పని వల్లమనము దోషులవుతున్నాము గాని ఇతరుల పాపముల నిమిత్తము కాదు. ఈ భాగాలను చదువు (11 రాజులు 14:6; 11 దిన వృత్తాంతాలు 25:4; యిర్మియా 31:30. యెహెజ్కేలు 18:20లో ఏమి హెచ్చరిక చేస్తున్నాడో చూడు: "పాపము చేయువాడే మరణము నొందును, తండ్రి యొక్క దోషశిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయదు; నీతి పరుని నీతి ఆ నీతి పరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును.

అందువలన పిల్లలు తమ తల్లి దండ్రుల నిమిత్తము లేదా దేవుని చిత్తమును వ్యతిరేకించిన మరెవరి నిమిత్తము దేవుని దేవుని యెదుట బాధ్యులు కారు అనే విషయాన్ని జ్ఞాపకమందుంచుకొని కీర్తనలు 51లో దావీదు ఉదాహరణల వంటి వాటిని మనం పరిశీలించ వలసి ఉంది. పసివారు దేవుని చట్టమును అతిక్రమించలేరు. యేసు ప్రభువు చిన్న బిడ్డలను వారున్న రీతిగానే తీసికొని ఆయన రాజ్యములోకి ప్రవేశించాలి అంటే అందరు చిన్నపిల్లల వలె ఉండాలి (మార్కు 10:14-16). అని బెబుతూ వారిని ఆశీర్వదించారు. వారు తిరుగుబాటు చేయగల వయసుకు చేరి దేవుడు బోధిస్తున్న దానిని తిరస్కరించినపుడే చిన్న పిల్లలు పాపము నిమిత్తము దోషులవుతారు.

మరొక ప్రక్క దేవుని వాక్యము, దేవునిన చట్టాలు ఎరుగని వారికి కూడా తప్పు ఒప్పు అనే అంతరాత్మ ఉంటుంది. గనుక ఏ మాత్రము ఉపేక్ష లేక ప్రతి వ్యక్తి పాపము చేసిన వాడే (రోమా 2:12-16; 3:23). తీర్పు దినమందు ఇతరులు ఏమి చేసారు అను దానిని బట్టి గాక దేవుని దృష్టిలో ఏది మంచిదో ఏది చెడో ఎన్నుకొని వ్యక్తి గతంగా మనము ఏమి చేసాము అను దానిని బట్టి మనందరికి తీర్పు తీర్చబడుతుంది. "మన మందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము" (రోమా 14:10). గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" (రోమా 14:12).

ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను

సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (11 కొరింథి 5:10).

"నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48).

"పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము"

- జె.టి. రోబర్ట్స్

* * * *


క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి.
కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు
మా టి.వి.లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు
తేజ ఛానల్ లోను చూడండి.


గమనిక: సత్యవాక్కు కావలసిన వారు సంవత్సరమునకు 50/- రూ॥లు చందా విధిగా పంపించవలయును.

SATYA VANI, P.O.BOX-80, KAKINADA - 533 001.

## సంక్షిప్త వార్తలు

2005 డిశంబరు 6వ తేదీ గురువారం నాడు ప్రకాశం జిల్లా గిద్దలూరులో ఎ.బి.ఎమ్. పాలెంలో నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయము ప్రభువు పనికై ప్రతిష్ఠంపబడెను. చక్కగా నిర్మించబడిన ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమములో ఆయా ప్రాంతముల పలువురు సువార్తికులు పాల్గొనిరి. కాకినాడ నుండి సోదరులు జాన్ రిక్కీగూటం, చిలకా జేకబ్ జార్జి దంపతులు (గిద్దలూరు), చిలకా పవిత్రకుమార్ (గిద్దలూరు), బొంతాసామ్యేలు (చెన్నై), జాన్ బాలసుందరం (విజయవాడ) గార్లు ఆయా కార్యక్రమములలో పాల్గొనిరి, సహకరించిరి. జాన్ రిక్కీగూటం గారు ముఖ్య ప్రసంగము చేసిరి. డి.డేనియల్, సామ్యేలు, మేత్యూ, ఎ.మరియదాస్, బి.ప్రభుదాస్ మొదలగు వారు ప్రార్థన చేయుటలోను, పాటలు నడిపించుటలోను సహకరించిరి. కూటము అనంతరం 56 మంది క్రీస్తులోనికి జాన్ రిక్కీ గూటం గారి ద్వారా బాప్తిస్మము పొందిరి. సోదరులు చిలకా పవిత్రకుమార్‌గారు గిద్దలూరులోను, కర్నూలు ప్రాంతములోను క్రీస్తు కొరకు గొప్ప పనిచేయుచున్నారు. ఆయన వందన సమర్పణతో నాటి కూటము ముగిసెను. హాజరైన వారందరికీ మంచి విందు ఏర్పాటు చేయబడెను.

2005 డిశంబరు 26వ తేదీ సోమవారం పశ్చిమగోదావరి జిల్లా పెనుమంచిలి, వర్ధనపు గరువులో నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును సోదరులు రిక్కీ గూటంగారు రిబ్బను కత్తిరించి ప్రభువు సేవకై ప్రతిష్ఠించిరి. నాటి కార్యక్రమమునకు పరిసర గ్రామముల సువార్తికులు, సంఘ సభ్యులు హాజరై ప్రభువును స్తుతించిరి. రిక్కీగారు చక్కటి వాక్యసందేశము నందించిరి. పెనుమంచిలిలో సోదరులు మానుకొండ జోసఫ్‌గారు సువార్త చాటుచున్నారు. కూటము అనంతరం అందరికీ మంచి విందు ఏర్పాటు చేయబడెను.

డిశంబరు 22 నుండి 26 వరకు జాషువాగూటం దంపతులు హైదరాబాద్‌లో కొంత సమయం గడిపిరి. డిశంబరు 25వ తేదీ ఆదివారం షాపూర్ (జీడిమెట్ల)లో యున్న క్రీస్తు సంఘ ఆరాధనలో పాల్గొని వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరులు వాథినిలూక్ గారు చాలకాలముగా మంచి పనిచేయుచున్నారు.

2005 డిశంబరు 1వ తేదీ గురువారం చదలాడ గ్రామంలో యువకులు సదస్సు జరిగెను. అనేక యువతీ యువకులు హాజరైరి. సోదరులు రిక్కీ గూటం గారు వాక్య పరిచర్య చేసిరి. చదలాడలో సోదరులు యమ్. ప్రేమ్ కుమార్‌గారు సువార్త చాటుచున్నారు.

డిశంబరు 10వ తేదీ శనివారం రాజమండ్రి రామదాసుపేటలో యున్న క్రీస్తు సంఘ ఆవరణలో యువకుల సదస్సు జరిగెను. నాటి సదస్సుకు 125 మందికి పైగా యువతీ యువకులు హాజరై దేవుని వాక్యపరిచర్యలోను, సహవాసములోను పాల్గొనిరి. కాకినాడ నుండి కూడ పలువురు యువతీ యువకులు ఆ సదస్సులో పాల్గొనిరి. సోదరులు రిక్కీగూటం, జాన్ డేవిడ్ (కొంతమూరు) విజయానంద్ (బుచ్చంపేట), వి.రాజ విజయకుమార్ (రాజమండ్రి) గార్లు వాక్యపరిచర్య చేసిరి. యువకులందరు ఆత్మీయముగా ప్రోత్సహించబడిరి. హాజరైన వారందరికీ స్థానిక క్రీస్తు సంఘము మంచి భోజనపానాదుల నేర్పాటు చేసిరి. సోదరులు వి.సుదర్శన రావ్‌గారు కుమార్లు రాజ విజయకుమార్ మరియు బాజీలు నిర్విరామ కృషి చేసి సదస్సును జయకరంగా నడిపించిరి.

2006 జనవరి 1వ తేదీ ఆదివారం సాయంత్రం పాలమూరుపాడులో జరిగిన సువార్త కూటములో జాన్ రిక్కీ గారు వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరులు డి.జె.ప్రకాశ్, మరియు వారి తండ్రి పద్మనాభం గార్లు సువార్త చాటుచున్నారు.

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2006-2008

To

From:

**SATYA VAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004